క్లుప్తంగా

హైకోర్టు న్యాయమూర్తిని కలిసిన నాయకులు



నిజామాబాద్ లీగల్: జిల్లా పర్యటనకు వచ్చిన తెలంగాణ హైకోర్టు న్యాయమూర్తి సృజనను న్యాయవాద పరిషత్ నాయకులు స్థానిక ఆర్ అండ్ బీ గెస్ట్ హౌస్‌లో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. జడ్జిని కలిసిన వారిలో న్యాయవాద పరిషత్ జిల్లా అధ్యక్షుడు మల్లెపూల జగన్ మోహన్ గౌడ్, న్యాయవాదులు బిట్ల రవి, పిల్లి శ్రీకాంత్, వసంత్ రావు తదితరులు పాల్గొన్నారు.

హైకోర్టు న్యాయమూర్తికి సన్మానం



నిజామాబాద్ సిటీ: రాష్ట్ర హైకోర్టు న్యాయమూర్తి కె సృజన దంపతులు జిల్లా కేంద్రానికి రావడంతో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్ వారిని ఆర్ అండ్ బి అతిథి గృహంలో మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. న్యాయవాదులు ఆకుల రమేశ్, నీలకంఠరావు ఉన్నారు.

కోర్టు సిబ్బందితో ప్రమాణం



నిజామాబాద్ లీగల్: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా పొగాకు వాడమంటు జిల్లా కోర్టు సిబ్బంది, న్యాయాధికారులతో నిజామాబాద్ అడిషనల్ డిస్ట్రిక్ జడ్జి కనకదుర్గా ప్రమాణం చేయించారు. తెలంగాణ లీగల్ సర్వీస్ అథారిటీ సూచనల మేరకు రాష్ట్ర వ్యాప్తంగా కోర్టుల్లో పొగాకు వ్యతిరేక దినోత్సవం నిర్వహించారు.

లబ్ధిదారులకు ప్రొసీడింగ్స్ అందజేత



జక్రాన్‌పల్లి: మండల కేంద్రంలో 50 మంది ఇందిరమ్మ లబ్ధిదారులకు మంజూరైన ప్రొసీడింగ్ కాపీలను ఇందిరమ్మ కమిటీ సభ్యులు వినోద్, నర్సారెడ్డి శనివారం అందజేశారు. కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు వసంత్‌రావు, లావణ్య, శ్రీధర్, నవీన, తిరుపతి, నాయకులు గంగారెడ్డి, అక్బర్‌ఖాన్, గంగారాం, సాయిలు, అనిల్, శంకర్, సుధీర్, ప్రభాకర్, జీపీ కార్యదర్శి గంగాధర్, రాజు పాల్గొన్నారు.

కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

మోపాల్: మండలంలోని నర్సింగ్‌పల్లి కాంగ్రెస్ గ్రామ కమిటీని శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా విఠల్, ఉపాధ్యక్షుడిగా ఎండీ ఫారూక్, ప్రధాన కార్యదర్శిగా కె శ్రీనివాస్‌రెడ్డి, కోశాధికారిగా ఎర్రోల్ల సాయిలు, కార్యదర్శిగా రాములు, సలహాదారులు, సభ్యులుగా ఎండీ అనీస్, కేవీ శ్రీనివాస్, ఎర్రోల్ల బాబు, మల్లయ్య, మరో 8 మంది ఎన్నికయ్యారు. కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు సద్మల రాములు, సాయిలు, నరహరి, అంబలాల్, బుజ్జిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సీఎంఆర్‌ఎఫ్ చెక్కుల పంపిణీ

జక్రాన్‌పల్లి: మండలంలోని చింతలూర్‌లో 16 మంది బాధితులకు మంజూరైన సీఎంఆర్‌ఎఫ్ చెక్కులను కాంగ్రెస్ పార్టీ స్థానిక నాయకులు శనివారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి నాగుల గోపి, పార్టీ గ్రామ అధ్యక్షుడు పుప్పాల గంగాధర్, అరిగెల అభిలాశ్, సొసైటీ చైర్మన్ నాగుల శ్రీనివాస్, మాజీ ఉపసర్పంచ్ జలందర్, హన్మాండ్లు, చిన్నారెడ్డి పాల్గొన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	96,300	వెండి(కిలో)	1,01,000
22 క్యారెట్స్	88,892	– నిజామాబాద్ బిజినెస్	

మాంసం ధరలు

చికెన్	ధరలు	డ్రెస్డ్	180
	(కిలోకు)	లైవ్	140
స్కిన్‌లెస్	200	మటన్	800

కూరగాయల ధరలు(రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	12	24	గాజరుగడ్డ	30	60
బెండకాయ	40	60	పచ్చిమిర్చి	30	50
బీరకాయ	60	80	దోసకాయ	15	30
దొండకాయ	20	40	ఆలుగడ్డ	30	50
చిక్కుడుకాయ	150	200	గోబిగడ్డ	10	20
కాకరకాయ	30	50	గోబిపువ్వు	30	50
వంకాయ	30	60	బీట్‌రూట్	30	50
పాలకూర	40	60	కరివేపాకు	40	60
మెంతికూర	50	80	చామగడ్డ	40	60
కొత్తిమీర	60	80	గోరుచిక్కుడు	40	60
పుదీనా	40	60	చిక్కుడుకాయ	40	60
క్యాప్సికం	50	90	మామిడికాయ	30	50

–సుభాష్‌నగర్





జనప్రియనగర్ కాలనీలో ఓపెన్ ప్లాట్‌లో నిలిచిన నీరు — గంగాస్థాన్‌లో.. — గూడెం, ఎల్‌జీ స్విమ్మింగ్‌పూల్ సమీపంలోని ఓపెన్ ప్లాట్‌లో నిలిచిన నీరు

పిచ్చిమొక్కలు మొలిచి.. మురుగునీరు నిలిచి

- ఖాళీ స్థలాలు అపరిశుభ్రతకు నిలయాలు
- ఇళ్ల మధ్య ఓపెన్ ప్లాట్స్
- కుంటలను తలపిస్తున్న ఖాళీ స్థలాలు
- ఇబ్బందిపడుతున్న స్థానికులు
- పట్టించుకోని బల్దియా అధికారులు



రూరల్ పోలీసు స్టేషన్ సమీపంలో ఖాళీ ప్రాంతంలో నిలిచిన నీరు

నిజామాబాద్ సిటీ: నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఖాళీ స్థలాలు అపరిశుభ్రతకు నిలయాలుగా మారుతున్నాయి. ఇళ్ల మధ్య నిర్మాణాలు చేపట్టకుండా వదిలేసిన ప్లాట్లతో సమస్యలు ఎదురవుతున్నాయి. కాలనీల్లోని ఇళ్ల మధ్య ఖాళీ స్థలాలు ఉండటంతో అక్కడ చెత్తా చెదారం చేరుతోంది. దీంతో ఆ ప్రాంతాల్లో వర్షపునీరు, మురుగు నీరు చేరి దుర్గంధం వ్యాపిస్తోంది. దీంతో కాలనీ వాసులకు ఇబ్బందులు తలెత్తుతున్నాయి.

శివారు కాలనీల్లో..

నగరంలోని శివారు కాలనీల్లో ఈ పరిస్థితి ఎక్కువగా ఉంది. ఆనంద్‌నగర్ కాలనీ, గాయత్రినగర్ కాలనీ, గంగా గాయత్రినగర్ కాలనీ, ముబారక్‌నగర్ పెద్దమ్మ ఆలయం సమీపంలోని కొత్తగా వెలుస్తున్న కాలనీలు, కేసీఆర్ కాలనీ, లక్ష్మిప్రియ నగర్ కాలనీ, రూరల్ పీఎస్ వెనుక భాగం, ఖానాపూర్‌లోని భాగ్యనగర్ కాలనీ, నీలకంఠేశ్వర కాలనీ, అమ్మవెంచర్ కాలనీ, వినాయక్‌నగర్, వంద ఫీట్ల రోడ్డు, సాయినగర్, నాగారంలోని పెయింటర్స్ కాలనీ, ఆటోడ్రైవర్స్ కాలనీ, 80 క్వార్టర్స్, బోర్గాంలోని సంజీవ్‌రెడ్డి కాలనీ వంటి పలు కాలనీల్లో ఈ పరిస్థితులు ఎక్కువగా ఉన్నాయి. ఈ కాలనీల్లోని కొన్ని ప్రాంతాలు కురిసిన వర్షాలకు చిన్నపాటి కుంటలను తలపిస్తున్నాయి.



సంజీవ్‌రెడ్డినగర్ కాలనీలో ప్లాట్‌లో పెరిగిన పిచ్చిమొక్కలు

జరిమానాలు విధించని అధికారులు

కార్పొరేషన్ పరిధిలోని కాలనీల్లో ఇళ్ల మధ్య ఖాళీగా ఉన్న ప్లాట్ల నిర్వహణ యజమానులదే. ఖాళీ స్థలం ఉంటే అందులో పిచ్చిమొక్కలు పెరగకుండా యజమానులు తగు చర్యలు చేపట్టాలి. ఎప్పటికప్పుడు అందులో వ్యర్థాలను తొలగించాలి. లేనిపక్షంలో బల్దియా అధికారులు చార్జి చేస్తారు. కానీ ఇందూరు పట్టణంలో వేల సంఖ్యలో ఖాళీ స్థలాలు, ఓపెన్ ప్లాట్లు ఉన్నాయి. వీటిని గుర్తించి ప్లాట్‌ల యజమానులకు నోటీసులు అందిస్తే బల్దియాకు పెద్ద మొత్తంలో జరిమానా రూపంలో వస్తుంది. కానీ బల్దియాలోని శానిటరీ విభాగం, టౌన్‌ప్లానింగ్ అధికారులు అటువైపు దృష్టి సారించడం లేదు. ఇకనైనా బల్దియా అధికారులు ఖాళీ స్థలాలను శుభ్రం చేయించేలా చర్యలు తీసుకోవాలని స్థానిక కాలనీవాసులు కోరుతున్నారు. రానున్న వర్షాకాలంలో ఇబ్బందులు పెరుగుతాయి కావున ముందస్తు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

ఓపెన్ ప్లాట్లను శుభ్రంగా ఉంచుకోవాలి



కార్పొరేషన్ పరిధిలోని ఓపెన్ ప్లాట్ల నిర్వాహకులు వాటిని శుభ్రంగా ఉంచుకోవాలి. నిర్మాణాలు చేపట్టకపోతే అందులో పిచ్చిమొక్కలు మొలవకుండా చూసుకోవాలి. ఎప్పటికపుడు వ్యర్థాలను తొలగించాలి. వృథాగా వదిలేస్తే బల్దియా అధికారులు శుభ్రంచేసి సంబంధిత జరిమానా స్థల యజమానుల వద్ద వసూలు చేస్తారు. – దిలీప్‌కుమార్, మున్సిపల్ కమిషనర్

అర్హులకే ఇందిరమ్మ ఇళ్లు కేటాయిస్తాం



సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్

- ప్రభుత్వ నిబంధనల మేరకు నిర్మించుకోవాలి
- మొదటి దశలో 752 మంది లబ్ధిదారులను గుర్తించాం
- మున్సిపల్ కమిషనర్ దిలీప్‌కుమార్

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో అర్హులకు ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేస్తామని మున్సిపల్ కమిషనర్ దిలీప్ కుమార్ తెలిపారు. శనివారం బల్దియా కార్యాలయంలో ఇందిరమ్మ ఇళ్లపై అపోహలపై అవగాహన కల్పించారు. నుడా చైర్మన్ కేశ వేణు అధ్యక్షతన అవగాహన సదస్సు నిర్వహించారు. ఇందిరమ్మ ఇళ్లపై ప్రజలకు ఉన్న అపోహలను నివృత్తి చేశారు. తొలి విడతలో స్వంత స్థలం ఉండి ఇళ్లు లేనివారిని గుర్తించినట్లు తెలిపారు. దాదాపు 55 వేల వరకు దరఖాస్తులు వచ్చాయని, వాటిలో 752 దరఖాస్తులను లబ్ధిదారులుగా ఎంపిక చేశామన్నారు. కార్పొరేషన్ పరిధిలో లబ్ధిదారులకు జూన్ 2న కలెక్టర్ చేతుల మీదుగా ప్రొసీడింగ్ కాపీలు అందజేయనున్నట్లు తెలిపారు. మిగతా వారి జాబితా త్వరలోనే సిద్ధం చేస్తామన్నారు. ప్రభుత్వం సూచించిన నిబంధనల మేరకు మాత్రమే లబ్ధిదారులు ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. హౌసింగ్ పీడీ నివర్తి ఇందిరమ్మ కమిటీ సభ్యులు లేవనెత్తిన అంశాలను వివరించారు. నుడా చైర్మన్ కేశ వేణు మాట్లాడుతూ.. నిజామాబాద్ అర్బన్ పరిధిలో 3,500 ఇందిరమ్మ ఇళ్లు ఇచ్చి తీరుతామన్నారు. ఇళ్లు లేని పేదలకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యుడు గడుగు గంగాధర్, నాయకులు రత్నాకర్, జావెద్ అక్రం, సంతోష్, ఖుద్దూస్, అరూన్‌ఖాన్, ఫహీం, రేవతి, పోల ఉష, తహసీల్దార్లు, టీపీఆర్‌వో చిదుర రమేశ్, మాజీ కార్పొరేటర్లు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయుల సర్దుబాటు ఉత్తర్వులు నిలిపేయాలి

మోపాల్: ప్రభుత్వం ఉపాధ్యాయుల సర్దుబాటు కోసం జారీ చేసిన ఉత్తర్వులు అసమంజసంగా ఉందని, వాటిని వెంటనే నిలిపేయాలని తెలంగాణ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు లాటికర్ రాము, మాలకొండయ్య శనివారం డిమాండ్ చేశారు. ఒకవైపు బడిబాట నిర్వహిస్తూ విద్యార్థుల సంఖ్య పెంచమంటూనే మరోవైపు పాఠశాలల్లో విద్యార్థుల సంఖ్య తెలియకుండా సర్దుబాటు ఉత్తర్వులు జారీ చేయడం సరికాదన్నారు.

స్టేట్ టీచర్స్ యూనియన్ ఆధ్వర్యంలో..

నిజామాబాద్‌అర్బన్ : టీచర్ల సర్దుబాటు ఉత్తర్వులపై వివిధ ఉపాధ్యాయ సంఘాలు మండిపడుతున్నాయి. వెంటనే ఉత్తర్వులను వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాయి. స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి ధర్మేందర్, శ్రీకాంత్, రాష్ట్రీయ పండిత పరిషత్ జిల్లా అధ్యక్షుడు జమీలుల్ల, తెలంగాణ పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు కృపాల్ సింగ్ మాట్లాడుతూ.. పాఠశాలల్లో నాణ్యమైన విద్యను అందించాలంటే తగినంత టీచర్లు ఉండాలని, ప్రభుత్వం జారీ చేసిన టీచర్ల సర్దుబాటును వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు.

ఆధ్యాత్మికతతో మనశ్శాంతి



బోగ్‌బండార్ నిర్వహిస్తున్న జ్ఞానేశ్వర్ (మౌళి) మహరాజ్, నడిపల్లి తండాపెద్దలు

డిచ్‌పల్లి: ఆధునిక ప్రపంచంలో చాలా మంది మనశ్శాంతి కోసం పరితపిస్తున్నారని, అయితే ఆధ్యాత్మిక, ధార్మిక చింతనతో అది సాధ్యమని మహారాష్ట్రకు చెందిన అమర్‌ఘడ్ పీఠాధిపతి, ఈశ్వర్‌సింగ్ మహరాజ్ మునిమనుమడు జ్ఞానేశ్వర్(మౌళి)మహరాజ్ అన్నారు. డిచ్‌పల్లి మండలం నడిపల్లి తండాలో ఈశ్వర్‌సింగ్ మహరాజ్ ఆలయ వార్షికోత్సవ వేడుకలను శనివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు జ్ఞానేశ్వర్ మహరాజ్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బంజారాలు దైవభక్తిని, సంస్కృతి, సాంప్రదాయాలను పాటిస్తూ సన్మార్గంలో ముందుకు సాగాలని సూచించారు. బోగ్‌బండార్ నిర్వహించి ఈశ్వర్‌సింగ్ మహరాజ్‌కు నైవేద్యాలు సమర్పించారు. ప్రతిఏటా ఆలయ వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నామని నడిపల్లి తండా గ్రామ పెద్దలు తెలిపారు. వేడుకల్లో తండా వాసులు, గిరిజనులు పాల్గొన్నారు.

మహిళా శక్తికి నిదర్శనం అహల్యాబాయి




ర్యాలీలో పాల్గొన్న ఎమ్మెల్యే ధన్‌పాల్, అహల్యాబాయి వేషధారణలో చిన్నారి

సుభాష్‌నగర్: లోకమాత మహారాణి అహల్యాబాయి హోల్కర్ భారత వీరవనితల నారి శక్తికి నిదర్శనంగా నిలుస్తూ మహిళా సాధికారతకు ఎనలేని కృషి చేశారని అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ అన్నారు. అహల్యాబాయి 300వ జయంతి సందర్భంగా బీజేపీ జిల్లా అధ్యక్షుడు దినేశ్ కులాచారి ఆధ్వర్యంలో నగరంలోని గోల్ హనుమాన్ నుంచి మార్కండేయ మందిరం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. ర్యాలీలో అహల్యాబాయి వేషధారణలో చిన్నారి అందరినీ ఆకర్షించింది. అంతకుముందు అహల్యాబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. దేశ నారిశక్తి గొప్పతనానికి ఆనాడు అహల్యాబాయి, ఝాన్సీ లక్ష్మీబాయి, రాణి రుద్రమ నిదర్శనం కాగా, ఇటీవల జరిగిన ఆపరేషన్ సిందూర్‌లో ఖురేషి, వ్యోమిక చూపిన తెగువ ఈ దేశం ఎన్నటికీ మరువదని తెలిపారు. కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్లు, నాయకులు నాగోళ్ల లక్ష్మీనారాయణ, గోపిడి స్రవంతిరెడ్డి, మాస్టర్ శంకర్, ఎర్రం సుధీర్, పంచరెడ్డి ప్రవళిక, నిచ్చెంగ్ కృష్ణ, ఆకుల హేమలతా శ్రీనివాస్, ఆమంద్ విజయ్‌కృష్ణ, సాయివర్ధన్, మండలాల అధ్యక్షులు, నాయకులు పాల్గొన్నారు.

సినిమాలు

ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)

స్క్రీన్-1	ఖలేజా-10.25, 4.30, భైరవం-1.30, 7.35, 10.35
స్క్రీన్-2	ఘటికాచలం(తెలుగు)-11.00, ఖలేజా(తెలుగు)-1.30, 7.30, 10.30, షష్టిపూర్తి(తెలుగు)-4.35
స్క్రీన్-3	లవ్ కరు యా(హిందీ)-11.00, నరివెట్ట(తెలుగు)-1.30, ఘటికాచలం(తెలుగు)-4.20, సింగిల్(తెలుగు)-7.30, షష్టిపూర్తి(తెలుగు)-10.20

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)

స్క్రీన్-1	మిషన్ ఇంపాజిబుల్(ఇంగ్లీష్)-10.55, 7.20, కరాటే కిడ్ లెజెండ్స్(తెలుగు)-2.25, భూల్ చుక్ మాఫ్(హిందీ)-4.40, 10.50
స్క్రీన్-2	భూల్ చుక్ మాఫ్(హిందీ)-11.00, సింగిల్(తెలుగు)-1.40, 7.35, భైరవం(తెలుగు)-4.25,10.20
స్క్రీన్-3	కరాటే కిడ్ లెజెండ్స్(తెలుగు)-11.25, షష్టిపూర్తి(తెలుగు)-1.40, సింగిల్(తెలుగు)-4.50, కరాటే కిడ్ లెజెండ్స్(ఇంగ్లీష్)-7.45, 10.00
స్క్రీన్-4	ఫైనల్ డెస్టినేషన్ బ్లడ్‌లైన్స్(తెలుగు)-11.05, 4.15, 10.20

శుభం(తెలుగు)-1.35 ఖలేజా(తెలుగు)-6.45

లలితామహల్ భైరవం దేవి కరాటే కిడ్ లెజెండ్స్

నటరాజ్ కేసరి చాప్టర్-2 విజయ్ ఖలేజా

ఉపాధి కల్పించే శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

- అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ



కార్యక్రమాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే ధన్‌పాల్

సుభాష్‌నగర్: మహిళలకు ఉపాధి కల్పించే శిక్షణకార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని నిజామాబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్‌పాల్ సూర్యనారాయణ పేర్కొన్నారు. నగరంలోని గంగాస్థాన్ ఫేజ్-1లోని మాధవ స్మారక సేవా సమితి ఆధ్వర్యంలో మహిళలకు మెహిందీ, బ్యూటీషియన్‌లో ఉచిత శిక్షణా కార్యక్రమాన్ని శనివారం అర్బన్ ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. 15 నెలలుగా ఉచితంగా కుట్టు మిషన్ శిక్షణ, జ్యూట్ బ్యాగుల తయారీలో శిక్షణను రామకృష్ణ సేవాసమితి ప్రాంగణంలో నిర్వహిస్తున్నారని తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకుడు లోక భూపతిరెడ్డి, సమితి అధ్యక్షుడు మర్రి కృష్ణారెడ్డి, శ్రీనివాస్, గణేశ్, గంగానర్సయ్య, కమల్ కిశోర్ ఇనాని, నగేశ్, జుగల్ జాజు, సాయిరెడ్డి, ఆకాశ్ మోదాని, ఆకుల సందీప్, నాగేశ్వర్‌రావు, శిక్షకులు తులసీ, లత పాల్గొన్నారు.

భూకబ్జాదారులపై చర్యలు తీసుకోవాలి



నిజామాబాద్‌నాగారం: నవీపేట మండలం మద్దెపల్లి శివారులో కొందరు అక్రమ భూకబ్జాలు చేస్తున్నారని, వారికి అడ్డొస్తే అట్రాసిటీ కేసులు పెట్టుతున్నారని భూయాజమాని సింహాద్రి వెంకటేశ్వర్ రావు ఆరోపించారు. శనివారం నగరంలోని ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడారు. మద్దెపల్లి శివారులో ఉన్న ఏడెకరాల తమ వ్యవసాయ భూమిని అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి కబ్జాకు పాల్పడుతున్నారని బాధితుడు ఆరోపించాడు. వేసిన పొలాన్ని కోసి అమ్ముకుంటున్నారని, ఇదేంటని ప్రశ్నిస్తే అట్రాసిటీ కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ధరణిలో ఎమ్మార్వోలు చేసిన తప్పులతో మాకు ఈ పరిస్థితి వచ్చిందని అన్నారు. ఇకనైనా అధికారులు స్పందించి తగు చర్యలు తీసుకోవాలని బాధితులు కోరుతున్నారు.

ఇందల్వాయిలో పొగాకు నిర్మూలన ర్యాలీ



ఇందల్వాయిలో ర్యాలీ నిర్వహిస్తున్న సిబ్బంది



ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న విద్యార్థులు

ఇందల్వాయి: ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా ఇందల్వాయి మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిబ్బంది శనివారం ర్యాలీ నిర్వహించారు. ధూమపానం వల్ల కలిగే నష్టాలను ప్రజలు తెలుసుకోవాలని ఆరోగ్య కేంద్రం వైద్యుడు సుశాంత్ రెడ్డి సూచించారు. ర్యాలీలో ఆయుష్ వైద్య అధికారి భువన, హెచ్‌ఈవో శంకర్, సిబ్బంది వెంకట్‌రెడ్డి, అక్బర్ అలీ పాల్గొన్నారు.

ఆర్టీసీ బస్టాండ్‌లో..

నిజామాబాద్‌నాగారం: మేఘన దంత వైద్యకళాశాల ఆధ్వర్యంలో పొగాకు వ్యతిరేక దినోత్సవం సందర్భంగా శనివారం ఆర్టీసీ బస్టాండ్‌లో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ కళ్యాణ చక్రవర్తి మాట్లాడుతూ.. పొగాకు తాగడం, నమలడం వల్ల క్యాన్సర్ వచ్చే అవకాశం ఉందన్నారు.

కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ సాయిచంద్, వైద్యులు లక్ష్మణ్, ప్రవీణ్, ఆదిత్యతేజ, ఆర్టీసీ సీఐ జానబాయి, విద్యార్థులు, ప్రయాణికులు తదితరులు పాల్గొన్నారు.

మూడు నుంచి భూభారతి రెవెన్యూ సదస్సులు

డిచ్‌పల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొస్తున్న భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను ఈ నెల 3 నుంచి 13వరకు డిచ్‌పల్లి మండలంలోని అన్ని గ్రామాల్లో నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కె సతీశ్‌రెడ్డి శనివారం తెలిపారు. సదస్సుల్లో అన్ని రకాల భూసమస్యలను నిర్దేశించబడిన దరఖాస్తులలో స్వీకరిస్తామన్నారు. 3న సుద్దులం, కమలాపూర్, 4న సుద్దపల్లి, బీబీపూర్, 5న మెంట్రాజ్‌పల్లి, మిట్టపల్లి, 6న బర్ధిపూర్, డిచ్‌పల్లి, 9న యానంపల్లి, రాంపూర్, 10న నడిపల్లి, ముల్లంగి(బి), 11న అమృతాపూర్, ఆరెపల్లి, 12న కొరట్‌పల్లి, దూస్‌గాం, 13న ఘన్‌పూర్‌లో సదస్సులు నిర్వహించనున్నట్లు తెలిపారు.

మోపాల్‌లో..

మోపాల్: మండంలోని పలు గ్రామాల్లో ఈ నెల 3 నుంచి భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రామేశ్వర్ తెలిపారు. 3న తాడెం, చిన్నాపూర్, 4న అమ్రాబాద్, బాడ్సి, 5న ఎల్లమ్మకుంట, న్యాల్‌కల్, 6న బైరాపూర్, ముదక్‌పల్లి, 9న కాల్పోల్, మోపాల్, 10న మంచిప్ప, కులాస్‌పూర్, 11న సిర్‌పూర్, బోర్గాం(పి), 12న కంజర్‌లో నిర్వహిస్తామన్నారు.

సిరికొండలో..

సిరికొండ: మండంలోని పలు గ్రామాల్లో ఈ నెల 3 నుంచి భూభారతి చట్టం రెవెన్యూ సదస్సులను నిర్వహించనున్నట్లు తహసీల్దార్ రవీందర్‌రావు తెలిపారు. 3న రావుట్ల, గడ్కోల్, 4న న్యావనంది, కొండాపూర్, 5న సిరికొండ, ముషీర్‌నగర్, 6న పెద్దవాల్గోట్, తూంపల్లి, 9న చిన్నవాల్గోట్, పాకాల, 10న పోత్నూర్, రామడుగు, 11న చీమన్‌పల్లి, కొండూర్, 12న తాటిపల్లి, హుస్సేన్‌నగర్, 13న పందిమడుగు, 16న మైలారంలో సదస్సులు ఉంటాయన్నారు.

జక్రాన్‌పల్లి: మండలంలోని రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 3 నుంచి 19 వరకు రెవెన్యూ సదస్సులు నిర్వహించనున్నట్లు తహసీల్దార్ కిరణ్మయి తెలిపారు. 3న నారాయణ్‌పేట్, మనోహరాబాద్, 4న పుప్పాలపల్లి, మాదాపూర్, 5న కలిగోట్, చింతలూర్, 6న కొలిప్యాక్, 9న తొర్లికొండ, 10న బ్రాహ్మణ్‌పల్లి, 11న అర్గుల్, 12న లక్ష్మాపూర్, 13న మునిపల్లి, 16న జక్రాన్‌పల్లి, 17న సికింద్రాపూర్, 18న పడకల్, 19న కేశ్‌పల్లిలో నిర్వహిస్తామని అన్నారు.

ప్రతి ఉద్యోగికి విరమణ తప్పనిసరి



నిజామాబాద్‌నాగారం: ప్రతి ఉద్యోగికి ఉద్యోగ విరమణ తప్పనిసరి అని సీపీ సాయిచైతన్య అన్నారు. సీపీ తన చాంబర్‌లో ఉద్యోగ విరమణ పొందిన వారిని శాలువాతో శనివారం సన్మానించారు. ఉద్యోగ నిర్వహణలో ఎలాంటి రిమార్కు లేకుండా విరమణ పొందడం గొప్ప విషయమని అన్నారు. అదనపు పోలీస్ కమిషనర్(అడ్మిన్) బస్వారెడ్డి, ఏవో ఆసియా బేగం, సీసీఆర్‌బీ, సీఐ సతీశ్ కుమార్, డిచ్‌పల్లి సీఐ మల్లేశ్, తిరుపతి, శ్రీనివాస్, సతీశ్, బషీర్, వనజా రాణి, షకీల్ పాషా, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



మోపాల్(నిజామాబాద్‌రూరల్): రైతులు పంటలకు అధిక రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించి, సేంద్రియ ఎరువులను వాడాలని, తద్వారా నేలలు ఆరోగ్యంగా ఉంటా యని రుద్రూర్ కేవీకే ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ టి అంజయ్య సూచించారు. మండలంలోని అమ్రాబాద్‌లో శనివారం 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమాన్ని కేవీకే ఆధ్వర్యంలో వ్యవసాయశాఖ అనుబంధంతో నిర్వహించారు. కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని శాస్త్రవేత్తలు రైతులకు వివరించి కరపత్రాలను ఆవిష్కరించారు. వానకాలానికి అనువైన వరి రకాలు కూనారం 1638, వరంగల్ సిద్ధి, డబ్ల్యూజీఎల్ 1119, రుద్రూరు నుంచి విడుదలైన ఆర్‌డీఆర్ 1200, ఆర్‌డీఆర్ 1162 రకాలు, రాజేంద్రనగర్ నుంచి విడుదలైన ఆర్ఎన్ఆర్ 15048, రాజేంద్రనగర్ వరి నాలుగు రకాల గురించి వివరించారు. ఏవో సౌమ్య, వెటర్నరీ వైద్యులు శిరీష, శాస్త్రవేత్త డాక్టర్ బీవీ రాజ్‌కుమార్, ఏఈవో భావన, రైతులు పాల్గొన్నారు.